## ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఆపి నిరుద్యోగులను మోసంచేయొద్దు

- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి చెన్నయ్య




3

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
ఆదివారం 27 అక్టోబర్ 2024
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## "మౌంట్ఫోర్ట్ స్కూలు విధ్యార్థినికి నాట్యబాల అవార్డు"

2



# పేదల సంక్షేమంలోనూ కాంగ్రెస్ కక్కుర్తి...

- సీఎంఆర్ఎఫ్ చెక్కుల్లో పర్సంటేజీ తగ్గింపు సరికాదు...
- ఎమ్మెల్సీ తాతా మధు, సండ్ర, కమల్ రాజు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీలో పర్సంటేజీ కొత విధించడం బాధాకరమని, రేవంత్ సర్కారు స్పందించి సీఎంఅర్ఎఫ్ నిధుల పర్సంటేజీ పెంచి లబ్ధిదారులకు న్యాయం చెయ్యాలని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మధిర నియోజకవర్గ ఇన్ చార్జి జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి మిగతా 2లో..



## డిప్యూటీ సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

3



## స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి : బీజేపీ నేత తాండ్ర

- తగ్గించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలి
- ప్రముఖ వైద్యులు డా,యలమంచి నాగమణి

4



## స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి : బీజేపీ నేత తాండ్ర

5



## "మౌంట్ఫోర్ట్ స్కూలు విధ్యార్ధినికి నాట్యబాల అవార్డు"



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్ :** ఖమ్మం స్థానిక గుట్టల బజార్ లోని మౌంట్ఫోర్ట్ హై స్కూలు విద్యార్థిని ఎం.హర్షిత కు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ. జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా నాట్యబాల అవార్డు తీసుకొవటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ ముజమ్మిల్ ఖాన్ , ఖమ్మం జిల్లా ఎస్.పి. శ్రీ. సునీల్ దత్ మరియు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మౌంట్ఫార్ట్ హై స్కూలు పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ జాన్పాల్ , బ్రదర్ జోస్ మరియు ఉపాధ్యాయ బృందం ఎం.హర్షితను అభినందచడం జరిగినది .మౌంట్ఫోర్ట్ స్కూలు విధ్యార్థినికి నాట్యబాల అవార్డు" ఖమ్మం స్థానిక గుట్టల బజార్ లోని మౌంట్ఫోర్ట్ హై స్కూలు విద్యార్థిని ఎం.హర్షిత కు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ. జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా నాట్యబాల అవార్డు తీసుకొవటం జరిగినది . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ ముజమ్మిల్ ఖాన్ , ఖమ్మం జిల్లా ఎస్.పి. శ్రీ. సునీల్ దత్ మరియు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మౌంట్ఫార్ట్ హై స్కూలు పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ జాన్పాల్ , బ్రదర్ జోస్ మరియు ఉపాధ్యాయ బృందం ఎం.హర్షితను అభినందచడం జరిగినది.

# పేదల సంక్షేమంలోనూ కాంగ్రెస్ కక్కుర్తి...

(మొదటిపేజీ తరువాయి..)

కేసీఆర్ సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు 60 శాతం పైనే మంజూరు చేశారని వారు గుర్తు చేశారు. నిరుపేదలకు అత్యధికంగా లబ్ది చేకూర్చే సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ పర్సంటేజ్ ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా పెంచి అందించాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి చెక్కుల మంజూరు కార్యక్రమాన్ని ప్రభుత్వం కొనసాగించాలని అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ సిఫార్సుతో మంజూరైన రూ. 19,16,500 లక్షల రూపాయలు విలువచేసే 56 చెక్కులను వివిధ లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ గత పదేళ్ల కెసిఆర్ పాలనలో నిరుపేదల కోసం వందలాది లక్షల రూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా అత్యధిక శాతం సీఎం సహాయం ఇది చెక్కుల రూపం ద్వారా అందించడం జరిగింది. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు, విలువైన వైద్య సేవలు పొందిన అభాగ్యులకు సీఎం సహాయ నిధి అందరిని ద్రాక్షగా నిలిచిందని, కెసిఆర్ పాలనలో సీఎం సాయి నిధి ద్వారా ప్రతి ఒక్కరిని వంద శాతం ఆదుకునే ప్రయత్నం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రేవంత్ రెడ్డి పాలనలో



కూడా బిఆర్ఎస్ పాలనలో కొనసాగించిన విధంగానే సీఎం సహాయ నిధి సహాయ సహకారాలు అవసరమైన పేదలకు అందించే ప్రయత్నం జరగాలని ప్రభుత్వాన్ని కోరారు. లక్షకు పైన ఖర్చయిన కేవలం 30 వేల రూపాయల లోపే సీఎం సహాయ నిధి ద్వారా సహకారం అందితే ఆ పేదల కుటుంబాలకి ఎంతవరకు లబ్ది జరుగుతుందో ఆలోచించాలని



సూచించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సీఎం సహా నిధికి అర్జీ పెట్టుకోవాలనుకున్న ప్రతి పేదవాడికి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సహకారం అందుతుందని వారు తెలిపారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సీఎం సహాయ నిధి సహకారం కోసం వస్తున్న ప్రతి ఒక్కరికి బాసటగా నిలుస్తూ వారికి మేలును కల్పించేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ కి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అభినందనలు తెలిపారు. నిరుపేదలకు సీఎం సహాయ నిధి చెక్కులను అందించే కృషిగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యాలయానికి తెచ్చే ప్రతి పేద వాడి అప్లికేషన్ కు మేలు జరిగే విధంగా తాతా మధుసూదన్ గారి కృషిని మరింత కొనసాగించాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో కేవలం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారి కార్యాలయంలో మాత్రమే నిరుపేదలకు అవసరమైన సిఎం సహాయ నిధి చెక్కులను అందజేసేందుకు నిరంతర ప్రక్రియను కొనసాగిస్తూ ఉండడం హర్షనీయమని, ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ కి, వారి సిబ్బందికి మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ తన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సిఫార్సుతో మంజూరైన 56 చెక్కుల లబ్ధిదారులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ నాయకులు పోట్ల శ్రీను, దేరంగుల బ్రహ్మం, ముత్యాల వెంకటప్పారావు, పోగుల శ్రీను, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, పాలేరు నియోజకవర్గ నాయకులు ఇంటూరి శేఖర్, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, సద్దాం షేక్ మరియు ఇతర ఖమ్మం, సత్తుపల్లి & మధిర నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభం

**చింతకాని, కెరటం న్యూస్:** మండల పరిధిలోని నాగులవంచ గ్రామం నుండి గణేషు దొంక ద్వారా తిరుమలా పురం గ్రామం వెళ్లే రోడ్డు పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ,మాజీ ఎంపీపీ కోప్పూరి పూర్ణయ్య ప్రారంభించారు. రెండు కోట్ల 75 లక్షలు విలువచేసే రోడ్డు పనులను శనివారం ప్రారంభించినారు .రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావుకు నాగులవంచ ,తిరుమలా పురంగ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెండు గ్రామాల గ్రామ పెద్దలు అంబటి శాంతయ్య, అళ్ళ శ్రీనివాసరావు, బండి కొరివి వీరయ్య, బండి సైదులు ,బండి బుసి,గోదా రామారావు, శ్రీను, మడుపల్లి



రామకృష్ణ, బండి లక్ష్మీపతి, చింతల వెంకటేశ్వరరావు, చింతల రామారావు, కాంట్రాక్టర్లు ప్రసాద్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## తేజావత్ హరిసింగ్ జ్ఞాపకార్థం మూడు గ్రామాలకు సిమెంట్ బెంచీలు బహుకరణ..

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** గార్ల మండలంలోని చిన్న బంజారా గ్రామపంచాయతీ పరిధిలో గల కట్టుకుంట తండా, కెలోత్ తండా, చిన బంజారా,మూడు గ్రామాలకు 16 పెద్ద సిమెంటు బల్లలు ప్రజల సౌకర్యార్థం తేజావత్ హరిసింగ్ జ్ఞాపకార్థం అక్టోబర్ 26న బహుకరణ చేయడం జరిగిందని భవిష్యత్తులో కూడా తేజావత్ హరిసింగ్ పేరున ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ముందు ఉంటామని, గతంలో కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకున్నామని, పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి తేజావత్ శారద తెలిపారు ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల నుండి తండా నాయకులు పెద్దలు యువకులు కేలోత్ మోహన్ లక్ష్మణ్ చిన్నోడా బాధావత్ ధర్మ భూక్య తోప, లావణ్య కెసిఆర్ వీర మోహన్ బిచ్చ రాము వినోద్ భూక్యవేరా రూప్ చ్చంద్ తదితరులు అనేకమంది పాల్గొన్న వారికి పేరుపేరునా కృతజ్ఞతలు శారద మాన్ సింగ్ లు తెలిపారు.

# డిప్యూటీ సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు...

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **పలు కార్యక్రమాలను ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం**

79,80

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కు ఆదివారం ఉదయం పలు ప్రారంభోత్సవాలకు డిప్యూటీ సీఎం రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు పక్కాగా జరగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కలెక్టరేట్ లో డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న బస్ స్టాప్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, ఫీడింగ్ రూమ్, ఎస్.బి.ఐ. బ్యాంకు, భోజనశాలలను పరిశీలించారు. బస్ స్టాప్ పరిశీలన అనంతరం అక్కడ ఉన్న ప్రజలతో కలెక్టర్ ముచ్చటించారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన పని వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ కు వచ్చే వారి సౌకర్యార్థం కలక్టరేట్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయడం వలన నీడతో పాటు, ఆర్టీసి సేవలు సద్వినియోగం చేసుకొని ప్రశాంతంగా ప్రయాణం చేసి తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. వైరా మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన నాగేశ్వర్ రావు అనే రైతుతో ఏ



పంట సాగు చేస్తున్నారు, దిగుబడి ఎంత వస్తుంది, మొదలగు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఆయిల్ పామ్ సాగు వల్ల లాభం చేకూరుతుందని, మొదటి 3 సంవత్సరాలు అంతర్ పంటల వల్ల ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ సాగు వైపు దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. వరదల వల్ల దెబ్బతిన్న పంట పొలాలకు పరిహారం అందిస్తామని అన్నారు. విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రభుత్వ పాఠశాలలను బాగు చేసామని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని, తమతో పాటు తమ చుట్టూ వున్న ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చదివించేలా ప్రోత్సహించాలని తెలిపారు. బీ ఫార్మసీ విద్యార్థి ధీరజ్ తో మాట్లాడి చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుబ్లేడు గ్రామానికి చెందిన దివ్యాంగురాలు సైదమ్మ దరఖాస్తును కలెక్టర్ పరిశీలించారు. డీఎస్సీ పరీక్షలో ఎంపిక కాలేదని తనకు ఏదైనా పాఠశాలలో టీచర్ ఉద్యోగం ఇప్పించాలని కోరగా, జిల్లా కలెక్టర్ పరిశీలించి అందుబాటులో ఉన్న పాఠశాలలో వాలంటీర్ క్రింద ఎంపిక చేస్తామని, రాబోయే రోజులలో ప్రభుత్వం నిర్వహించే పరీక్షలకు సైతం సిద్ధం కావాలని సూచించారు. వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన వృద్ధుడు రాజయ్య ఇంటి కొనుగోలు చేసి డబ్బులు చెల్లించలేదని, బెదిరిస్తున్నారని తెలుపగా, వైరా మండల తహసిల్దార్ తో చరవాణిలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటి విలువ ఇవ్వలేని పక్షంలో ఇంటిని తిరిగి స్వాధీనం చేసుకొని ఇప్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆదివారం నాడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నందు పర్యటిస్తారని, కలెక్టరేట్ బస్ స్టాప్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భోజనశాల, ఫీడింగ్ రూమ్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభిస్తారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణ సంఘాల సభ్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిఆర్డీవో సన్యాసయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, రక్తదాన శిబిరం

- **మంత్రి పొంగులేటి జన్మదినం సందర్భంగా నిర్వహణ**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినం పురస్కరించుకుని ఈనెల 28న ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం నుంచి రోటరీనగర్, ఇందిరానగర్, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా ఖమ్మం ప్రధాన ప్రభుత్వాస్పత్రి వరకు పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు పీఎస్ఆర్ యూత్ నగర అధ్యక్షులు పేర్కొన్నారు. ఉదయం 10.00గంటలకు ఈ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. ర్యాలీ అనంతరం ప్రభుత్వాస్పత్రి ఆవరణలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరువుతారని తెలిపారు. కావున పీఎస్ఆర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీ, రక్తదాన శిబిరాలను విజయవంతం చేయాలని యూత్ బాధ్యులు కోరారు.

## సివిపి మినహాయింపు నిలుపుదల చేయండి

- **ట్రెజరీ డిడికి ఎస్జిపిఏటి వినతి**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** కమ్యూటేషన్ వ్యాల్యూ పెన్షన్ మినహాయింపును రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు నిలుపుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ దారుల సంఘం ట్రెజరి డిడికి లిఖిత పూర్వక విజ్ఞప్తి చేసింది. కమ్యూటేషన్ వ్యాల్యూ పెన్షన్ (సివిపి) మినహాయింపును 15 ఏళ్ల నుంచి రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం 12 ఏళ్లకు తగ్గించింది. సివిపి మినహాయింపును కుదించాలని కోరుతూ జిల్లాకు చెందిన పెన్షనర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా ఈ ఉత్తర్వులను న్యాయస్థానం జారీ చేసింది. ఈ ఉత్తర్వుల కాపీని శనివారం జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ ఎస్విఎస్ నర్సింహంకు ఎస్ జి పిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ - పుల్లయ్య, ఆర్థిక కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర్లు అందజేశారు. పింఛన్దారుల పక్షాన సివిపి - మినహాయింపులు నిలుపుదల చేయాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు సానుకూలంగా స్పందించి మినహాయింపును 15 ఏళ్ల నుండి 12 ఏళ్లకు కుదిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని పరిశ పుల్లయ్య,, కనపర్తి వెంకటేశ్వర్లు కోరారు.

# ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఆపి నిరుద్యోగులను మోసంచేయొద్దు

- **ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి చెన్నయ్య**

**వనం నాగయ్య, కెరటం న్యూస్:** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి బస్సు యాత్ర లో భాగంగా 9 వ రోజు సంగారెడ్డి చేరుకొని సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం బి . మల్లేశం అధ్యక్షతన సంగారెడ్డి లోని టీ న్ జి ఓ భవన్ లో శనివారం నాడు (26/10/2024) జరిగింది ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా నవంబర్ 24 న హైదరాబాద్ లో జరిగే బారి బహిరంగ సభను జయప్రదం చేయటం తో పాటు మాలల కు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రలను గ్రామాలలో చర్చపెట్టి ప్రజలకు వివరించాలని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ చెన్నయ్య పిలుపునిచ్చారు ఈ బస్సు యాత్ర లో కో – చైర్మన్ లు బూర్గుల వెంకటేశ్వర్లు తల్లపల్లి రవి, చెరుకు రాంచందర్ గోపోజు రమేష్, మంత్రి నరసింహయ్య, మంచాల లింగ స్వామి,బేర బాలకిషన్, ఏ.చెన్న కేశవులు మేక వెంకన్న, గద్ద శ్రీను తాలుక అనిల్, యస్. నాను తదితరుల తో కలిసి చెన్నయ్య మాట్లాడుతూ మాల మాదిగల సమస్యను బూచిగా చూపి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మొత్తం ఉద్యోగ నోటిఫికేషన్లను ఆపి రాష్ట్రం లోని



నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారని నిరుద్యోగ యువతపై బారం మోపారని నోటిఫికేషన్లు ఆపినందుకు నిరుద్యోగ భృతిని వెంటనే ఇవ్వాలని చెన్నయ్య ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. భారతరాజ్యాంగం లో అంటరాని కులాల అన్నింటినీ బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ ఒకచోట చేర్చి షెడ్యూల్డు కులాలు గా ఉండి ఐక్యంగా హక్కులు సాదించుకుంటూ కుల నిర్మూలన దిశగా లిపయనించాలని కోరుకుంటే మా సోదరుడు మంద కృష్ణ మాదిగ మనువాదుల సంకనెక్కి మనుధర్మ శాస్త్రం ప్రకారం మళ్ళీ మేము కులాలుగా విడిపోతామని పోరాటం చేస్తూనే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బుద్ధుడి మార్గం లో నడిచే మాలల నే మనువాదులని అంటున్నాడని చెన్నయ్య విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి కి వర్గీకరపై ఉన్న ఆసక్తి తొందర, మీ మేనిఫెస్టోలో పెట్టిన దళిత డిక్లరేషన్, సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు పై ఎందుకు లేదని , కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం లోకి రావాలని కష్టపడ్డ మాలలకు యూనివర్సిటీ వి సి లతో పాటు మిగతా నామినేటెడ్ పోస్టులలో కూడా అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాలల పై ఉన్న ద్వేషాన్ని విడనాడాలని చెన్నయ్య కోరారు.

ఈ సమావేశంలో డా. బి జనార్దన్, అనంతయ్య, విజయ రావు, బక్కన్న,రాజు, పుండరీకం, మొగిలయ్య, దుర్గప్రసాద్,సుజాత, అనిత, దేవయ్య, మణి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో వార్డ్ ఆఫీసర్స్ నిరసన



**ఖమ్మం కార్పోరేషన్, కెరటం న్యూస్:** శుక్రవారం రోజున వనపర్తి జిల్లా కొత్తకోట మునిసిపల్ కార్యాలయం నందు మేనేజర్ సమక్షంలో కొత్తకొండ మునిసిపల్ చైర్ పర్సన్ భర్త అయిన పోగాకు విశ్వేశ్వర్ అకారణంగా వార్డ్ ఆఫీసర్ అయిన మామిండ్ల జయరాములు ని వివాదంలో ఉన్న ఫైల్ మీద సంతకం పెట్టమని ఒత్తిడి చేయడంతో జయ రాములు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఫైలును నేను సంతకం చేయను అని చెప్పడంతో నేను చెప్పిన పని చేయవా అని చైర్ పర్సన్ భర్త అయినా పోగాకు విశ్వేశ్వర్ వార్డు అధికారి జయరాములు ని అహంకారపూరిత ధోరణి తో సాక్షాత్తు మున్సిపల్ మేనేజర్ సమక్షంలో కొట్టడం జరిగింది . ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ ఖమ్మం నగర పాలక కార్యాలయంలోని వార్డు ఆఫీసర్లు అందరు భోజన విరామ సమయం లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు . అకారణంగా, అహంకార పూరిత ధోరణి తో మా తోటి వార్డు అధికారిని కొట్టి ఈ సంఘటనకు కారణమైన వనపర్తి జిల్లా కొత్తకోట మునిసిపల్ చైర్ పర్సన్ భర్త పోగాకు విశ్వేశ్వర్ ను చట్టరీత్యా శిక్షించాలని , అతని పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని , ఆన్ డ్యూటీ లో ఉన్న ఉద్యోగస్తులకు రక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు . తదనంతరం ఖమ్మం అసిస్టెంట్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది . ఈ కార్యక్రమంలో ఖమ్మం వార్డ్ ఆఫీసర్లు వస్రం , సైదులు , లింగరాజు , సురేందర్ , బిక్కం , అప్పయ్య , రమేష్ , మల్లయ్య , శ్రీదేవి , హైమావతి , మాధవ్ , శ్రీనివాస రావు , పల్లవి , జోష్న , సాయి తదితర వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉధృత పోరాటాలు: సిపిఎం




**రఘునాథపాలెం, కెరటం న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని, అందుకు సిపిఎం కార్యకర్తలు తమ చివరి శ్వాస వరకు దోపిడీ పీడన నుంచి పీడిత ప్రజలను విముక్తి చేసేంత వరకు పోరాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ పిలుపు ఇచ్చారు. శనివారం నాడు జరిగిన సిపిఎం రఘునాథపాలెం మండల కమిటీ సమావేశం లో వారు పాల్గొని మాట్లాడారు కేంద్ర రాష్ట్ర పాలకులు ప్రజా సమస్యల పరిష్కరించకుండా ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని కులమత ప్రాంతాలతో సంబంధం లేకుండా అణగారిన వర్గాలను దోపిడీ పీడన నుంచి విముక్తి చేయడానికి ప్రతి సిపిఎం కార్యకర్త తన చివరి శ్వాస వరకు పోరాడాలని అన్నారు. పాలకులు ఎవరు అధికారంలోకి వచ్చిన తమ పెట్టుబడి దారి పంథాను మార్చుకోరని, వ్యవస్థలో అసమానతలు ఉండాలని కోరుకోవడం పెట్టుబడిదారీ విధానం సహజ లక్షణం అని, సిపిఎం కార్యకర్తలు మతోన్మాదాన్ని ఆర్థిక సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా రెండింటిని మేళవించి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రం, జిల్లా నాయకులు మనోహర్, మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి, నాయకులు చింతల రమేష్, రహీం ఖాన్, వల్లూరి శ్రీనివాస్, కుమార్, నరేష్, హరి, సక్కుబాయి, వంకాయలపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- **ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరిస్తాం**
- **ఉద్యోగ సంఘాల నేతలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్ :** రాష్ట్ర ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం



ప్రజాభవన్లో ఉద్యోగ జేఏసీ నాయకులు పలు సమస్యలపై కలిసి విజ్ఞప్తి చేసిన సందర్భంగా ఆయన వారికి భరోసా ఇచ్చారు. డి ఎ లు, ఇతర అంశాలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తామని తెలిపారు. ఉద్యోగుల సమస్యలు వినడానికి, చర్చించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు యావత్తు క్యాబినెట్ ఎల్లవేళలా సిద్ధంగా ఉందని అన్నారు. కుల గణన విషయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు సహకరించి త్వరితన పూర్తి చేయాలని కోరారు. డిప్యూటీ సీఎం కలిసిన వారిలో జేఏసీ చైర్మన్ మారం జగదీష్, సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాస్, జేఏసీ వైస్ చైర్మన్ దేవరకొండ సైదులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థినులలో పెరిగిపోతున్న రక్తహీనత

- **తగ్గించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలి**
- **ప్రముఖ వైద్యులు డా,యలమంచి నాగమణి**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** నేడు సమాజంలో రోజు రోజుకీ విద్యార్థినిలలో పెరిగిపోతున్న రక్తహీనత సమస్యను తగ్గించేందుకు ప్రభుత్వాలు మంచి పౌష్టిక ఆహారాని అందించేందుకు కృషి చేయాలనీ ప్రముఖ వైద్యులు డా,యలమంచినాగమణి కోరారు. విద్యార్థులు సమస్యల పరిష్కారానికై పోరాటాలకు సిద్ధం కావాలనీ యస్.యఫ్.ఐ మాజి జిల్లా కార్యదర్శి చింతల.రమేష్,ప్రస్తుత జిల్లా కార్యదర్శి టీ. ప్రవీణ్ లు పిలుపునిచ్చారు. స్థానిక ఖమ్మం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో "విద్యార్థినిలు – ఆరోగ్య సమస్యలు" అనే అంశంపై యస్.యఫ్.ఐ ఆధ్వర్యంలో సెమినార్




కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం కళాశాల నూతన యస్.యఫ్.ఐ కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సెమినార్ కి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ వైద్యులు ఎలమంచిలి నాగమణి గారు మాట్లాడుతూ ఇవాళ ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా సంస్థలలో హాస్టల్లో చదువుకునేటువంటి విద్యార్థులకు సరైనటువంటి పౌష్టిక ఆహారాన్ని అందించ డంలో విఫలమవుతున్నారని అన్నారు అదేవిధంగా విద్యార్థినిలకు మెరుగైన వస్తువులు ప్రభుత్వాలు కల్పించాలని తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నిరంతరం విద్యారంగ సమస్యలు పరిష్కరించే దానికోసం పనిచేసే సంఘం ఎస్ఎఫ్ఐ అని విద్యార్థులు అందరూ ఎస్ఎఫ్ఐ పోరాటాలలో భాగస్వాములై ముందుకు రావాలని తెలియజేశారు. జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థినిలకు సమాజంలో వచ్చేటువంటి సమస్యలు పరిష్కరించడానికి కోసం మరింత చైతన్యంతో చదువులలో ముందుకు సాగేదని కోసం సమస్యలను పరిష్కరిం చుకునే దానికోసం ఎస్ఎఫ్ఐ స్ఫూర్తిని స్తుందని ఎస్ఎఫ్ఐ చేసే పోరాటాలలో విద్యార్థినిలు అందరు కూడా ఏకమై మన హక్కుల కోసం మనం ఎస్ఎఫ్ఐ సంఘం తో కలిసి ముందుకెళ్లాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కార్యదర్శి డి వెంకటేష్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు జిల్లా కమిటీ సభ్యులు వెంకటలక్ష్మి రాగిణి నాయకులు శ్వేత శరణ్య శ్రీలత పూజిత స్వాతి సింధు పౌర్ణమి అఖిల భార్గవి భవాని మనిషా లావణ్య శిరీష త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి.లో ముగిసిన కోడింగ్ శిక్షణా తరగతులు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** కోడింగ్ పై పట్టు సాధించటం ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగు పడతాయని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత పది రోజులుగా కళాశాలలో నిర్వహిస్తున్న కోడింగ్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ విద్యార్థులు వారి సబ్జెక్టుల పై అవగాహనతో పాటు కోడింగ్ పై కూడా నైపుణ్యతను కలిగిఉండాలని సూచించారు. ఇంజనీరింగ్ విద్యలో కోడింగ్ కీలకమని ప్రతి విద్యార్థి తమ డిపార్ట్మెంట్ తో నిమిత్తం లేకుండా కోడింగ్ పై పట్టు సాధించాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. పైథాన్ మరియు జావా వంటి ఆదరణ కలిగిన కోర్సులు నేర్చుకోవడం ద్వారా బహుళజాతి కంపెనీలలో ఎంపిక



సులువుతరం అవుతుందని వారు తెలిపారు. గత పది రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ కంపెనీల ఎంపిక విధానం, పూర్వపు పరీక్ష పత్రాలపై అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. అటానమస్ హోదా దక్కటంతో తమ పై మరింత భాధ్యత పెరిగిందని, విద్యార్థులను అన్ని విధాల తీర్చి దిద్దే సదుద్దేశం తో అకడమిక్ షెడ్యుల్లో నిష్ణాతులైన కార్పొరేట్ అధ్యాపకులచే పది రోజులు కోడింగ్ స్కిల్స్ పై శిక్షణను ఇప్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ శిక్షణలో విద్యార్థులకు ఇన్ఫోసిస్, హెచ్.సి.ఎల్., టి.సి.యస్. మరియు ఇతర సాఫ్ట్వేర్ యమ్.ఎన్.సి. కంపెనీలకు అనుగుణంగా తమ విద్యార్థులను తీర్చిదిద్దినట్లు వారు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు అందజేశారు. అనంతరం ట్రైనర్స్ రోహిత్, ఆనంద్ వీరన్ మరియు భరత్ లను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? యన్. శ్రీనివాసరావు, డా? కె. అమిత్ బింధాజ్, డా? జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి : బీజేపీ నేత తాండ్ర



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ : బీజేపీ పాలేరు అసెంబ్లీ సభ్యత్వ సమీక్ష సమావేశం అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో జరిగినది. ఈ కార్యక్రమానికి బిజెపి స్టేట్ లోకల్ బాడీ ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటీ మెంబర్ వినోద్ రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, పాలేరు అసెంబ్లీ సభ్యత్వ ఇంచార్జ్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,



పాల్గొన్నారు. పాలేరు అసెంబ్లీ సభ్యత్వ సమీక్ష సమావేశం శనివారం స్థానిక కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ లోకల్ బాడీ ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటీ మెంబర్ తాండ్ర వినోద్ రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, పాలేరు అసెంబ్లీ సభ్యత్వం ఇన్చార్జి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో అసెంబ్లీలోని మండల అధ్యక్షులు వివిధ మోర్చాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం పాలేరు అసెంబ్లీ పరిధిలోని ప్రతి బూతులో కూడా ప్రతి కార్యకర్త వ్యక్తిగతంగా సభ్యత్వాలు చేయాలని రాబోయే రెండు మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికల రాబోతున్నాయని ప్రతి కార్యకర్త కూడా ఎన్నికల దృష్ట్యా సభ్యత్వాలు చేయాలని ప్రతి బూతులో బిజెపి క్రియాశీలక కార్యకర్తల సంఖ్యను పెంచాలని, ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని చెప్పారు. కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పాలేరు అసెంబ్లీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ మంది వార్డ్ మెంబెర్స్, సర్పంచులను గెలిపించుకోవాలని అదేవిధంగా ప్రతి ఒక్కరూ కూడా పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పాలేరు సభ్యత్వం ఇంచార్జ్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో పార్టీ పటిష్టత పెంచాలనీ, సభ్యత్వాలు ఎక్కువ సంఖ్యలో నమోదు చేయాలని ప్రతి కార్యకర్త వ్యక్తిగతంగా తమ సొంత బూతుల్లో రాష్ట్ర పార్టీ నిర్ణయించిన దాని ప్రకారం సభ్యత్వాలు చేయించాలని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, సున్న రవికుమార్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోటమార్తి సుదర్శన్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయ రెడ్డి, మండల అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రసాద్, సుధాకర్, మరియు మండల, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమ్మేళనం...

- వన సమారాధనకు తప్పక రండి..
- ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసి ఆహ్వానించిన రాష్ట్ర జె ఏ సి



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్: ఈనెల మూడవ తేదీన ఖమ్మంలో నిర్వహించ తలపెట్టిన సకల ఉద్యోగుల సమ్మేళనం, వన సమారాధన కార్యక్రమానికి తప్పక హాజరు కావలసిందిగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ను తెలంగాణా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు కోరారు. శనివారం హైదరాబాద్లోని ప్రజా భవన్ లో రాష్ట్ర జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, జె ఏ సి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు, కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టి ఎన్ జి ఓస్ రాష్ట్ర కార్యదర్శి ముజీబ్, టి జి ఓస్ కార్యదర్శి సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్, ఇతర జె ఏ సి నాయకులు భట్టిని కలిసి ఆహ్వాన పత్రిక ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఖమ్మం లో నిర్వహించతలపెట్టిన సకల ఉద్యోగుల సమ్మేళనం, వన సమారాధన కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావలసిందిగా కోరిన వెంటనే అయన సుముఖత వ్యక్తంచేశారన్నారు. ఇందుకు ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసి రాష్ట్ర, ఆయా జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

# ఆర్జేసి విజయ పరంపరను కొనసాగించండి...

- గుండాల కృష్ణ



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: ఖమ్మం నగరంలోని ట్రంక్ రోడ్ ప్రాంతం లో గల ఆర్జేసి డిగ్రీ కళాశాల గత 25 సంవత్సరాలు గా కొనసాగిస్తున్న విజయాల పరంపరను ప్రస్తుత విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు కూడా కొనసాగించాలని కళాశాల చైర్మన్, ప్రముఖ విద్యా వేత్త గుండాల కృష్ణ పిలుపు నిచ్చారు. కళాశాల డిగ్రీవిద్యార్థుల ఫ్రెషర్స్ డే పార్టీ వేడుకలు శని వార%శీ% స్థానిక ఎం.బి. గార్డెన్స్ ఫంక్షన్ హాలులో ఉత్సాహ పూరిత వాతావరణం లో విద్యార్థుల కేరింతల నడుమ ఉల్లాసం గా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం మంచి ఉద్దేశ్యం తో ప్రారంభించ బడిన ఆర్జేసి కళాశాల అనేక విజయాలు సాధించి%శీ%దని తెలిపారు. తమ కళాశాలలో విద్యను అభ్యసించి సైంటిస్టులు గా, బ్యాంకర్లు గా ప్రభుత్వ ఉద్యోగులు గా, క్రీడాకారులుగా, కళాకారులుగా దేశ, విదేశాల్లో స్థిర పడిన వారు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ఇది తమకు గర్వకారణం అని పేర్కొన్నారు. అదేవిదంగా వరుసగా రెండు సంవత్సరాల పాటు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. అంతే కాకుండా తమ కళాశాలలు సామాజిక కార్య క్రమాలలో




కూడా అగ్రభాగాన ఉంటాయన్నారు. ఈ అంశాలకు అంకిత భావం, అనుభవం ఉన్న తమ అధ్యాపకులే కారణమన్నారు. విద్యార్థులు చదువును ఇష్టపడి చదివితే దేనినైనా సాధించ వచ్చు అని అన్నారు. పేదరికం, తెలివి చదువుకి అడ్డు కానే కాదు అన్నారు. నిరుపేద కుటుంబాలలో, తెలివి తక్కువ గా ఉన్న ఎంతోమంది విద్యార్థులు ఐఎఎస్ లుగా, ఇతర ఉన్నత అధికారులు గా స్థిర పడ్డారని తెలిపారు.దీనికి పట్టుదల తో కూడిన కృషే కారణమని తెలిపారు. ప్రస్తుత సంవత్సర%శీ%విద్యా ర్థులు కూడా ఆ ఒరవడి ని కొనసాగించి జీవితంలో స్థిర పడి తల్లిదండ్రుల కలలు నెరవేర్చే వారీగా తయారు కావాలని సూచించారు. విద్యార్థులు చదువుకునేందుకు తన సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉంటాయని స్పష్టం చేశారు. దీనిలో భాగంగా పలువిభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.చివరగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్, వెస్టన్,బ్రేక్, గ్రూప్, సోలో తదితర డ్యాన్సులు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆర్జేసి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.లింగయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి, ఇంచార్జీ ఆంజనేయులు,ఎస్.బి. ఐ.టి. కలాశాల అకడమిక్ డైరెక్టర్ ఏ .వి.వి. శివప్రసాద్, అధ్యాపకులు సునంద తదితరులు పాల్గొన్నారు.

## నిరసనపై ఉక్కుపాదం మోపుతారా..?

**పొద్దుటూరు బీఆర్ఎస్ ధ్వజం**



**99,100**

చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి: బీఆర్ఎస్ నేత పెంట్యాల పుల్లయ్య :అక్రమ అరెస్టుపై నిరసన తెలిపే కార్యక్రమాన్ని కూడా కాల రాస్తున్న పొద్దుటూరు గ్రామపంచాయతీ సిబ్బంది ఇబ్బందులు పెడుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు. చేయని తప్పుకు పెంట్యాల పుల్లయ్య అక్రమ అరెస్టును ఖండిస్తూ పొద్దుటూరు గ్రామంలో పుల్లయ్య అభిమానులు పెట్టుకున్న ఫ్లెక్సీలను తొలగించాలని పంచాయతీ సిబ్బంది కొద్దిసేపటి క్రితం హుకుం జారీ చేశారు.ఫ్లెక్సీ తొలగించేది లేదంటూ పెద్ద సంఖ్యలో పుల్లయ్య అభిమానులు, పొద్దుటూరు గ్రామ ప్రజలు, మహిళలు, ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో గ్రామ సెంటర్ నందు నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలందరూ అక్రమ అరెస్టును ఖండిస్తూ ప్రజాస్వామ్య విలువలు కాపాడాలని పెద్ద ఎత్తున నినాదించారు.